క్లుప్తంగా

ఘనంగా సత్యసాయి జయంతి

ప్రకాశం నగర్: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శ్రీరాంనగర్‌లో 9వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ సేవాసమితుల నుంచి వచ్చిన భక్తులు సుమారు 9 గంటల పాటు నిర్విరామంగా సత్యసాయి నామసంకీర్తన చేశారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలు, ప్రశాంతి యాత్ర, 108 కోట్ల లిఖిత నామం, 108 గంటల సామూహిక భజనలు చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు, ఆధ్యాత్మిక, సేవా, విద్యా , యువజన విభాగ సమన్వయకర్తలు ఎన్‌వీ సాయిరాం, రామలక్ష్మి, రోహిణి కుమార్, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

కాకినాడ వెళ్లి పింఛన్ పంపిణీ



మూర్తిరాజుకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ ఇందు

రాజమహేంద్రవరం రూరల్: డయాలసిస్‌తో బాధపడుతున్న కొంతమూరుకు చెందిన నర్ల వీర వెంకట సత్యనారాయణమూర్తిరాజు కాకినాడలో కుమార్తె ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. వలంటీర్ కోమలి ఇందు సోమవారం కాకినాడ వెళ్లి మూర్తి రాజుకు డయాసిస్ పెన్షన్ రూ.10 వేలు అందజేశారు.

పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

కడియం: మండల పాస్టర్స్ ఫెలోషిప్, క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం స్థానిక రెవరెండ్ డీఎల్ మోదీ మందిరంలో సోమవారం నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెవరెండ్ మోదీ నిర్మించిన నూతన భవన ప్రతిష్ఠాపన ఆరాధన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన టైటస్ వాక్య సందేశాన్నందించారు.

అన్నసమారాధన

ధవళేశ్వరం: గణపతి నవరాత్ర ఉత్సవాల ముగింపు సందర్భంగా కొత్తపేట స్టేట్ బ్యాంక్ శాఖ సమీపంలోని వినాయక ఆలయం వద్ద ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పురాణం శ్రీనివాస్, సావళ్ల అప్పారావు, దాసరి రామారావు, కొత్తపేట రామాలయం కమిటీ రామదండు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

8న విద్యార్థుల సమ్మేళనం

కంబాలచెరువు: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈనెల 8వ తేదీన జరిగే అఖిల భారత విప్లవ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక మావో భవన్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు.

పాఠశాలలకు అవార్డులు

ధవళేశ్వరం: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాల, ఎంపీపీ వాడపేట పాఠశాలలకు క్వాయర్ బోర్డు అధికారులు అవార్డులను అందజేశారు. ప్రథమస్థానంలో నిలిచిన ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాలకు సంబంధించి ప్రధానోపాధ్యాయుడు యు.సత్యనారాయణకు అవార్డుతో పాటు రూ.5 వేలు, రెండో స్థానంలో నిలిచిన వాడపేట ఎంపీపీ పాఠశాలకు సంబంధించి ప్రధానోపాధ్యాయురాలు ఎ.వరలక్ష్మికి అవార్డుతో పాటు రూ.3 వేలు అందించారు.

కరాటేలో చిన్నారుల ప్రతిభ

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం చంద్రాసత్రంలో ఆదివారం నిర్వహించిన 2వ దక్షిణ భారత కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో బొమ్మూరు మారుతి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు పతకాలు సాధించారు. కటాస్ విభాగంలో వి.అశ్వథ్ వర్మ స్వర్ణ, కుమితే విభాగంలో టి.ధరణీ ప్రియతమ్ స్వర్ణ, జి.జోషిత్ నాయుడు వెండి పతకాలను గెలుచుకున్నారు. ఆ చిన్నారులను, శిక్షకులు ఎస్.గిరివెంకటరమణ, ఎం.గణేష్‌ను కరాటే చీఫ్ జడ్జి వినయ్ కుమార్, చీఫ్ రిఫరీ మోహిద్ జహింగీర్, కియో జడ్జి బీకే రత్నం, నన్నయ్య యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ అభినందించారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

రాజమహేంద్రవరం రూరల్: సీతంపేట ప్రాంతంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న గాజులపల్లి హనుమంతరావును సోమవారం అరెస్టు చేశామని ఎస్ఈబీ నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ తెలిపారు. అతడి నుంచి 180 ఎంఎల్ 33 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కత్తితో బెదిరించి చోరీ

కంబాలచెరువు: కత్తితో తాపీమేస్త్రిని బెదిరించి రూ.30 వేలు, సెల్‌ఫోన్‌ను దొంగలు లాక్కెళ్లిన సంఘటనపై ప్రకాశం నగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. స్థానిక వీఎల్ పురం ప్రాంతంలో నిర్మితమవుతున్న ఒక భవనంలో చత్తీస్‌గఢ్‌కు చెందిన మున్నాబాయ్ తాపీమేస్త్రిగా పనిచేస్తున్నాడు. అతడు ఆదివారం రాత్రి నిద్రిస్తుండగా, దొంగలు కత్తి చూపించి నగదు, సెల్‌ఫోన్ లాక్కుని వెళ్లిపోయారు.

మహాత్ముని జీవితం స్ఫూర్తిదాయకం

- స్మరించుకున్న వక్తలు
- జాతిపితకు ఘన నివాళి

రాజమహేంద్రవరం సిటీ: సత్యం, అహింసలతో దేశానికి స్వాతంత్య్రం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముని జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని వక్తలు స్మరించుకున్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో మహాత్ముని విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్ముడు నడయాడిన నేల రాజమహేంద్రవరమని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. పార్టీ సిటీ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ వద్ద బహిరంగ సభకి ఒకసారి, కందుకూరి టౌన్ హాల్ సందర్శనానికి ఒకసారి, సీతానగరంలోని సబర్మతి ఆశ్రమానికి రెండుసార్లు గాంధీజీ వచ్చి మన నేలను పునీతం చేశారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ మోహన్‌రెడ్డితో సాకారమైందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోలు విజయలక్ష్మి, కొల్లేపల్లి శేషయ్య, ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దుంగ మంగాదేవి, నాయకులు మజ్జి అప్పారావు, లాయర్ ఆరిఫ్, కాటం రజనీకాంత్ పాల్గొన్నారు.

= మహాత్ముని ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు అన్నారు. మెయిన్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాంబర్ డైరెక్టర్ వలవల దుర్గా ప్రసాద్ (చిన్ని), గట్టి ప్రభు పాల్గొన్నారు. జాంపేట గాంధీ బొమ్మ సెంటర్‌లో గాంధీజీ విగ్రహానికి రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి నివాళులర్పించారు. కంబాల చెరువు దండి మార్చ్ విగ్రహాల వద్ద గాంధీజీ విగ్రహానికి నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్ కుమార్ పుష్పాంజలి ఘటించారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

రాజమహేంద్రవరం రూరల్: ఉప్పు సత్యాగ్రహంతో గాంధీజీ దేశవ్యాప్తంగా చైతన్యాన్ని నింపారని, అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, సంచారజాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షకీలాబేగం, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, హుకుంపేట సొసైటీ చైర్‌పర్సన్ బొప్పన సుబ్బారావు, మాజీ చైర్మన్ కురుమళ్ల ఆంజనేయులు, అంగాడ సత్యప్రియ, ఎలుగొండలక్ష్మి, మత్సేటి శివ, పడాల వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు. బొమ్మూరులో గాంధీజీ విగ్రహానికి వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను పూలమాలలు వేసి నివాళులర్పించారు.

▸▸ కాతేరు వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామ్‌రాజ్ నాయక్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బొమ్మూరులోని జిల్లా ప్రభుత్వ విద్యాశిక్షణాసంస్థ (డైట్)లో సోమవారం గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో కాతేరు మల్లయ్యపేట సెంటర్‌లో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని రూరల్ నియోజకవర్గ కోకన్వీనర్ యానాపు ఏసు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

▸▸ **ధవళేశ్వరం:** పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ తోరాటి ప్రభాకరరావు , సాధనాల చంద్రశేఖర్(శివ), తలారి వరప్రసాద్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షట్టర్ బాషా తదితరులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు.



వైఎస్సార్ సీపీ సిటీ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిస్తున్న కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్



పార్టీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

సెంట్రల్ జైలులో వేడుకలు

కంబాలచెరువు: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని సోమవారం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ పాల్గొన్నారు. ముందుగా జైలు ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన న్యాయమూర్తి మహిళా జైలును సందర్శించి ఖైదీల సంక్షేమ దినోత్సవంలో పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.నాగేశ్వరరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎం.లక్ష్మీసూర్యప్రభ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సెంట్రల్ జైలులో కూడా నిర్వహిస్తామన్నారు. అలాగే ఖైదీలను అక్షరాస్యులుగా చేయడం కోసం డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు.

విద్యాసంస్థల్లో..

నగరంలోని కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి పర్యవేక్షణలో, స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.

కడియం మండలంలో..

కడియం: గాంధీ జయంతిని మండలంలోని ఘనంగా నిర్వహించారు. జేగురుపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. కడియపులంక సత్రం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇండియన్ నర్సరీమెన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం పాల్గొని మహాత్మాగాంధీ, నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. వేమగిరి సెంటర్‌లో ప్రత్తిపాటి నల్లరాజు ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. కడియపులంక, కడియం గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగులపల్లి వీరబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.



జేగురుపాడులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సర్పంచ్ స్టాలిన్



సెంట్రల్ జైలులో గాంధీ విగ్రహం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, కలెక్టర్ మాధవీలత తదితరులు



కడియపులంకలో దుస్తులు పంపిణీ చేస్తున్న పల్ల సుబ్రహ్మణ్యం, వాసవీ క్లబ్ సభ్యులు



ధవళేశ్వరంలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు దుస్తులకు ప్రాధాన్యం

- ఎంపీ భరత్ రామ్
- ఉత్సాహంగా మహిళల ఖాదీ శారీవాక్

సీటీఆర్ఐ: స్వాతంత్ర్య ఉద్యమంలో ఖాదీ దుస్తులకు మహాత్మా గాంధీ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యంలో మహిళలు ఖాదీ శారీవాక్ నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో గాంధీజీ, మహిళా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అక్కడి నుంచి గోదావరి గట్టు సరస్వతీ ఘాట్ (వీఐపీ ఘాట్) వరకూ ర్యాలీ చేశారు. ఖాదీ బోర్డు ఉపాధ్యక్షురాలు పిల్లి నిర్మల ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. సరస్వతీ ఘాట్‌కు చేరుకున్న అనంతరం ఎంపీ భరత్ రామ్ ప్రసంగించారు. గాంధీ ఆశయాలు, అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి అధ్యక్షుడు తోట సుబ్బారావును సత్కరించారు. కార్యక్రమంలో రాజమండ్రి అర్బన్ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత, మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక, ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, అనురాధ, సమితి కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్ దేశిరెడ్డి బలరామనాయుడు, క్రొవ్విడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అలాగే రాజమహేంద్రి మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఖాదీ ఉద్యమంలో భాగంగా స్త్రీలు ఖద్దరు చీరలు ధరించి కోటిపల్లి బస్టాండ్ వద్ద గల స్వాతంత్ర్యయ సమర యోధుల పార్క్ నుంచి సరస్వతి ఘాట్ లో గల భారతమాత బొమ్మ వరకు ర్యాలీ చేశారు. ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య, ఏ.ఎస్ఎస్ పీఓ కె.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



ఖాదీ శారీవాక్‌లో పాల్గొన్న ఎంపీ భరత్ రామ్, సిటీ కోఆర్డినేటర్ గూడూరు శ్రీనివాస్, షర్మిలారెడ్డి

ఉత్తమ సేవకులకు ఘన సత్కారం

కడియం: అత్యుత్తమ సేవలందించడం ద్వారా సమాజంలో పలువురు స్ఫూర్తినింపుతారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు అన్నారు. జై జవాన్ జై కిసాన్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి కడియంలో ఘన సత్కారం చేశారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆకుల వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కడియం గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక ప్రముఖులు కొప్పిశెట్టి రాముడు, అనువంశిక మూలికా వైద్యులు శెట్టి సత్యనారాయణను సత్కరించారు. సంస్థ అధ్యక్షులు చిక్కాల ఈశ్వరరావు, స్థానిక నాయకులు బోణం సత్యనారాయణ, దేవవరపు నీలకంఠరావు, తాడాల విష్ణు చక్రవర్తి, కురుమళ్ల ఆంజనేయులు, అడపా సుబ్రహ్మణ్యం, తాడాల వీరవెంకట్రావు గురుస్వామి, తమ్మిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.



ఉత్తమ సేవకులను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు

గొందేశి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

రాజమహేంద్రవరం రూరల్: మాజీ కౌన్సిలర్ గొందేశి పూర్ణచంద్రారెడ్డి జయంతి సందర్భంగా సోమవారం గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. బాలాజీపేట సెంటర్‌లోని ఆయన విగ్రహానికి ట్రస్టు వ్యవస్థాపకుడు, ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్ సీపీ నాయకుడు గొందేశి శ్రీనివాసులురెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ వద్ద కన్నమాంబ దేవాలయానికి, బొమ్మూరు బాలాజీపేట సెంటర్‌లోని కనకదుర్గమ్మ ఆలయానికి, ఆదర్శనగర్ పార్కుకు మూడు వాటర్ కూలర్లు వితరణ చేశారు. అలాగే పలుకు చెవి, మూగ ఆశ్రమ పాఠశాల, ప్రియదర్శిని చెవిటి, మూగ ఆశ్రమంలోని దివ్యాంగులకు, బొమ్మూరులోని వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలోని రోగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సూరంపూడి ప్రకాష్, రాయుడు ప్రసాద్, రెడ్డి ప్రసాద్, సుమన్ పాల్, పూడి ప్రకాష్ నగేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బాలాజీపేట సెంటర్‌లో పూర్ణచంద్రారెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న శ్రీనివాసులురెడ్డి

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

- కలెక్టర్ మాధవీలత
- పాల్గొన్న ఏపీజీఅండ్‌బీసీ చైర్మన్ చందన నాగేశ్వర్, జేసీ తేజ్ భరత్



క్లాప్‌మిత్రలతో కలెక్టర్ మాధవీలత, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, జేసీ తేజ్ భరత్

రాజమహేంద్రవరం రూరల్: పరిశుభ్రత పరిరక్షణ కోసం అహర్నిశలు పనిచేసే శానిటేషన్ సిబ్బందిని సన్మానించడం ద్వారా వారి సేవలకు గుర్తింపు నివ్వడం మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. పిడింగొయ్యిలోని మీనాక్షి ఎన్‌క్లేవ్ కల్యాణ మండపంలో సోమవారం స్వచ్ఛతాహీ సేవ ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కలెక్టర్ మాధవీలత, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, జిల్లా పంచాయతీ అధికారి జేవీ సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్లాప్‌మిత్రలను, ఈవోపీఆర్డీలను, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా క్లాప్‌మిత్రలతో కలిసి తేనీటి విందు స్వీకరించారు.

క్లాప్‌మిత్రలకు సత్కారం

రాజమండ్రి డివిజన్ పరిధిలో డి.ముత్యాలు, జి.వెంకటేశ్వరరావు, చంద్రమ్మ, ఎం.అన్నవరం, ఎస్.సత్తిపండు, ఎన్.నూకరాజు, సీహెచ్.ప్రసాద్, వి.చిన్నోడు, కె.తాతారావు, జి.అబ్బులు, కొవ్వూరు డివిజన్ పరిధిలో వి.వెంకటేశ్వరరావు, జి.వెంకన్న, బి.వెంకట్రావు, వి.లక్ష్మి, ఎస్.ఏడుకొండలు, ఎన్.రాజారావు, ఏ.ప్రసాద్, ఎస్.చినశ్రీను, డి.పవన్‌ను సన్మానించారు. ఈవోపీఆర్డీలకు సంబంధించి నిడదవోలు (ఇన్‌చార్జి) పి.రత్నమాలిక, కోరుకొండ బీఎం ప్రతాప్, బిక్కవోలు జి.భవాని, గోకవరం ఎం.రాజేశ్వరరావు, పిడింగొయ్యి జూనియర్ అసిస్టెంట్ బి.మనోజ్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస రెడ్డి (బొమ్మూరు), ఎల్.రవికుమార్ (చాగల్లు), ఎం.ముత్యం (ఐ.పంగిడి), వి.శ్రీనివాసరావు(కాల్దరి)ని సన్మానించారు. కార్యక్రమంలో కొవ్వూరు డివిజనల్ పంచాయతీ అధికారి వై.అమ్మాజీ, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం కోఆర్డినేటర్ ఆరమ్‌స్ట్రాంగ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ సామాజిక బాధ్యత

కంబాలచెరువు: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం స్వచ్ఛతాహీ సేవ అవగాహన కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పరిశుభ్రత పరిరక్షణ కార్యక్రమాలు, వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పొడి చెత్త, తడి చెత్త తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పొడి, తడి చెత్తపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మన పరిసరాలు, కార్యాలయాలు, నివాసం ఉండే కాలనీల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను నిరంతరం కొనసాగుతూనే ఉండాలని పిలుపు నిచ్చారు. శానిటేషన్ సిబ్బంది మన ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను తప్పకుండా అందించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పీఆర్ రాజీవ్, వె.చెన్నయ్య నాయుడు, ఎం.మాధురి, ఎం. నాగేశ్వరరావు, కె.ప్రత్యూష కుమారి, ఐఈసీ స్పెషలిస్ట్ జేఎస్ఆర్ అన్నమయ్య, ఆర్ఎంసీ ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న పాల్గొన్నారు.

గాంధీ పార్కు ఆధునీకరణకు శ్రీకారం



అభివృద్ధి పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ భరత్‌రామ్, కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు

రాజమహేంద్రవరం సిటీ: దానవాయిపేట గాంధీ మున్సిపల్ పార్కు అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడవద్దని ఎంపీ మార్గాని భరత్ రామ్ నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ పార్కులో నగర పాలక సంస్థ సాధారణ నిధులు రూ.2 కోట్లతో చేపట్టే ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పార్కు అభివృద్ధి నమూనా చిత్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీ మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వారికి, అలాగే కొద్దిసేపు ప్రశాంతంగా గడిపేందుకు వచ్చే ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా పార్కును తీర్చిదిద్దాలన్నారు. పార్కులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పోలు విజయలక్ష్మి, ఆర్ఎంసీ ఎస్ఈ పాండురంగారావు పాల్గొన్నారు.

జీవకారుణ్య సంఘానికి వితరణ

సీటీఆర్ఐ: రాజమండ్రి ఏపీ పేపర్ మిల్లు కార్మిక సంక్షేమ సంఘం సమకూర్చిన వాషింగ్ మెషీన్, కూలర్, ఫ్యాన్లను స్థానిక జీవకారుణ్య సంఘానికి సోమవారం ఎంపీ మార్గాని భరత్ రామ్ అందజేశారు. గాంధీ జయంతి సందర్భంగా జీవకారుణ్య సంఘం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేపర్ మిల్లు కార్మిక సంఘం నేత ప్రవీణ్ చౌదరి వీటన్నిటినీ సంఘ గౌరవాధ్యక్షుడు, ఎంపీ భరత్ ద్వారా అందజేశారు. అలాగే సంఘంలోని అనాథ పిల్లలకు, వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ అర్బన్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, జీవకారుణ్య సంఘం చైర్మన్ బర్రె కొండబాబు, మార్గాని సురేష్, గుర్రం గౌతమ్, సుభానీ, బిల్డర్ చిన్నా, పీతా రామకృష్ణ, రాయుడు గణేష్, ఉల్లూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరికి గాంధీజీ సద్భావన పురస్కారం



పురస్కారం అందుకుంటున్న చిలుకూరి శ్రీనివాసరావు

కడియం: గ్రామానికి చెందిన కవి, ఉపాధ్యాయుడు, పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు గాంధీజీ సద్భావన పురస్కారాన్ని సోమవారం అందుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షుడు కొమ్మినేని శ్రీనివాసరావు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ పి.గౌతంరెడ్డి, మీడియా అకాడమీ కార్యదర్శి బాల గంగాధర తిలక్ పాల్గొన్నారు.